## హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పాస్టర్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

- వేంకటేశ్వరస్వామిపై చేసిన అనుచిత వ్యాఖ్యలు మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉన్నాయని ఆరోపణ



ర్యాలీగా వస్తున్న హిందూ ధార్మిక సంఘాల నాయకులు

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

హిందూ ధర్మాన్ని, కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వరస్వామిని కించపరుస్తూ సోషల్ మీడియా, బహిరంగ వేదికలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పాస్టర్‌పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తాడిపత్రి పట్టణ పోలీస్‌స్టేషన్‌లో హిందూ ధార్మిక సంఘాల నాయకులు ఫిర్యాదు చేశారు. తాడిపత్రికి చెందిన ఓ క్రైస్తవ పాస్టర్ గత కొంతకాలంగా హిందూ దేవుళ్లపై, ముఖ్యంగా తిరుమల వేంకటేశ్వరస్వామిపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. ఇది ఒక దైవాన్ని దూషించడమే కాకుండా శాంతియుత సమాజంలో మతపరమైన విద్వేషాలను రెచ్చగొట్టేలా ఉందని పేర్కొన్నారు. దీనివల్ల తనతో పాటు శ్రీవారి భక్తుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, సమాజ శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సదరు వ్యక్తిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిచ్చెనమెట్ల రాధాకృష్ణ, పోతుల గంగాధర్‌యాదవ్, సింగరి లక్ష్మీనారాయణ, శేషఫణి, రాంబాబు, సీబీ మధు, అనంత శివారెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, కృష్ణమోహన్‌రాజు, పవన్, సురేష్, ఎంసి రాజు, శేషానందరెడ్డి, ఈశ్వర్‌నారాయణ, రాజశేఖర్‌రెడ్డి, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఐవీఆర్‌ఎస్ కాల్స్ పై అవగాహన కల్పించాలి



తడి పొడి చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న అధికారులు.

అనంతపురం రూరల్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం ఉప్పరపల్లిగ్రామపంచాయతీలో నివసించే ప్రజలందరికీ ఐ వి ఆర్ ఎస్ కాల్స్ పై తప్పకుండా అవగాహన కల్పించాలని పంచాయతీ అభివృద్ధి అధికారికి,జిల్లా పంచాయతీ అధికారి, ఇంచార్జ్ సీఈఓ నాగరాజు నాయుడు, డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు తెలిపారు.గురువారం ఉప్పర పల్లి గ్రామ పంచాయతీ లో ఇంటి ఇంటి చెత్త సేకరణ పనులను వారు పరిశీలించారు. ప్రతి రోజు ఇంటి దగ్గరే తడి చెత్త పొడి చెత్త వేరు చేసి పంచాయతీ కార్మికులు ఇంటి దగ్గరికి వచ్చినప్పుడు వేరు చేసిన తడి చెత్త పొడి చెత్తను ప్రజలు ఇవ్వాలన్నారు. మరియు ఐ వి ఆర్ ఎస్ కాల్స్ పైన ప్రజలకు అవగాహనా కల్పించారు.అదే విధంగా కూడా వర్మీ తయారు చేయాలని క్లాప్ మిత్రాలకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు, పంచాయతీ అభివృద్ధి అధికారి వర్ల శంకర్, నాయకులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డాల్ అనురాధకు స్టేట్ ర్యాంకు రావడంతో సన్మానించిన కళాశాల సిబ్బంది



విద్యార్థిని డాల్ అనురాధను సన్మానిస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ మండలం కురుకుంట అంబేద్కర్ గురుకుల కళాశాలలో ఇంటర్ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన సింగనమల మండలం సోధనపల్లి గ్రామానికి చెందిన డాల్ రమేష్ శివలక్ష్మి లకు చెందిన రెండవ కుమార్తె డాల్ అనురాధకు ఇంటర్ పరీక్షలలో స్టేట్ ర్యాంక్ రావడంతో నేడు కురుకుంట కళాశాలలో కళాశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అనురాధకు ఘనమైన సన్మానం చేశారు. దీంతో తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి విద్యార్థిని అనురాధనా ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదివి ఇలా మీరు ఆదర్శం కావాలని విద్యార్థులకు ఉపాధ్యాయునీలు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు కళాశాల సిబ్బంది తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికను ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

- రాచనపల్లి మాజీ సర్పంచ్ ఆంజనేయులు యాదవ్.

అనంతపురం రూరల్ ఏప్రిల్ 16 ప్రభాతవార్త



ఆక్రమణకు గురైన స్మశాన వాటికను పరిశీలిస్తున్న మాజీ సర్పంచ్ ఆంజనేయులు యాదవ్

అనంతరూరల్ మండలం రాచానపల్లి పంచాయతీ సిండికేట్ నగర్ కు సంబంధించిన స్మశాన వాటిక ను ఆక్రమిస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ మాజీ సర్పంచ్ ఆంజనేయులు యాదవ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిండికేట్ నగర్ ప్రజలకు చెందిన స్మశానన్న వాటిక స్థలం మాది అని కొంతమంది వచ్చి స్మశాన వాటికకు ఏర్పాటు చేసిన కంచెను తీసివేసి ముందుకు జరపడం జరిగిందని, అంతే కాకుండా వారు స్మశాన వాటికలోనికి మురుగునీటిని వదలడం జరుగుతోందని కావున వీలైనంత తొందరగా అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని అయన కోరారు.

## శివసాయిమందిరంలో విశేషపూజలు

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



తాడిపత్రి పట్టణంలోని సంజీవనగర్ 5వ రోడ్డులో వెలసిన శివసాయిమందిరములో షిరిడిసాయిబాబాకు గురువారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయం అర్చకులు మారుతిప్రసాద్‌శర్మ బాబాకు పంచామృతాభిషేకాలు, అర్చనలతో పాటు మధ్యాహ్నహారతి, కాకడాహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని బాబాను దర్శించుకున్నారు. సాయంత్రం పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## అప్రాచర్ల ప్రసాద్‌కు ఘన సన్మానం

- ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జ్ఞాపకార్థం ఫోటో పంపిణీ



అప్రాచర్ల ప్రసాద్‌ను సన్మానిస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

ఆర్డీటి సంస్థకు ఎఫ్‌సిఆర్ఏను రెన్యూవల్ చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ భీమ్ సేన కమిటీ ఆధ్వర్యంలో కదిరి పట్టణం నుండి అమరావతి వరకు వెయ్యి కిలోమీటర్ల పాదయాత్రను చేపట్టిన విషయం తెలిసిందే. ఆర్డీటి సంస్థకు ఎఫ్‌సిఆర్ఏను రెన్యూవల్ కోసం పాటుపడిన భారతీయ భీమసేన మరియు జేఏసీ కమిటీ నాయకులకు అనంతపురం పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో జై భీమ్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి పట్టణానికి చెందిన భారతీయ భీమ్ సేన రాష్ట్ర కార్యదర్శి అప్రాచర్ల ప్రసాద్‌ను అనంతపురం మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ బల్లా పల్లవి, జేఏసీ నాయకులు సన్మానించారు. అలాగే ప్రతి ఒక్కరికీ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఫోటోను జ్ఞాపకార్థంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సాకే ఓబులేసు, శంకర్, మంజుల, ఎల్లనూరు ఓబులేసు, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## నేడు యాడికిలో పర్యటించనున్న ఎమ్మెల్యే

తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి శుక్రవారం యాడికి మండలంలో పర్యటించనున ్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం వారు పేర్కొన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం సాయంత్రం 5 గంటలకు యాడికి మండలం కమలపాడు గ్రామంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోనున్నారు. కావునా ఈ కార్యక్రమంలో యాడికి మండల టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జె.సి అనుచరులు, అభిమానులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని వారు తెలిపారు.

## శివాలయంలో మాసశివరాత్రి పూజలు



శివపార్వతులను ప్రత్యేకంగా అలంకరించిన దృశ్యం

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన బుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో గురువారం మాసశివరాత్రి పూజలను ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయ అర్చకులు యోగానందకుమార్ శర్మ, రామకృష్ణశర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పూలమాలలతో పాటు వెండి ముఖ కవచంతో ప్రత్యేకంగా అలంకరించి దశవిధ హారతులతో మహామంగళహారతి నిర్వహించారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే శివపార్వతుల పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చంద్రమోహన్‌నాయుడు, కమిటీ సభ్యులు చవ్వా రంగనాథరెడ్డి, సిబ్బంది విజయ్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదరికాన్ని జయించి ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చూపిన పులిగల వాసవి

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



వాసవికి కేక్ తినిపిస్తున్న తల్లిదండ్రులు

పేదరికాన్ని జయించి ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచింది ల్యాబ్ టెక్నీషియన్ పులిగల చిన్న కుమార్తె వాసవి. తాడిపత్రి మండలం గంగాదేవిపల్లి గ్రామం నుండి తాడిపత్రికి వచ్చి పులిగల చిన్న ల్యాబ్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. తన కుమార్తె పులిగల వాసవిని విజయవాడ చైతన్య కాలేజీలో చదించారు. బుధవారం విడులైన ఇంటర్ ఫలితాల్లో వాసవి 1000/977 మార్కులు సాధించి తన ప్రతిభను చాటుకుంది. ఈ సందర్భంగా తల్లిదండ్రులు కేక్ కట్ చేసి వాసవికి తినిపించి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. తమ కుమార్తెను డాక్టర్‌ను చేయాలన్నదే తమ ఆశ ఆని వారు పేర్కొన్నారు. కష్టపడి చదివి మంచి మార్కులు సాధించిన కూతురి విజయం తమకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని వారు తెలిపారు.

## సాయిబాబా ఆలయానికి వెండి ప్లేట్ వితరణ

తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



వెండి ప్లేట్‌ను అందచేస్తున్న దృశ్యం

తాడిపత్రి పట్టణంలోని సంజీవ నగర్ 5వ రోడ్డులో వెలసిన శివసాయి మందిరానికి పట్టణానికి చెందిన నిచ్చెనమెట్ల వెంకటేశయ్య గురువారం వెండి ప్లేటును వితరణ చేశారు. షిరిడిసాయిబాబాకు ప్రసాదం నివేదన చేయడం కొరకు దాదాపు 200 గ్రాములతో తయారు చేయించిన వెండి ప్రసాదం ప్లేటును ఆయన ఆలయ అర్చకులు మారుతిప్రసాద్‌శర్మకు అందచేసి షిరిడిసాయిబాబాపై తనకున్న భక్తిభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు ఆయనకు బాబా ప్రసాదం అందచేసి ఆశీర్వదించారు.

## అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

కదిరి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

అగ్ని ప్రమాదాలు జరగకుండా దానిని నివారించే వాటిపై అగ్నిమాపక సిబ్బంది గురువారం ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా 3వ రోజు మున్సిపల్ పరిధిలోని సైదాపురం ఎస్సీ కాలనీలో ఇళ్లల్లో జరిగే వివిధ అగ్ని ప్రమాదాలపై మహిళలకు అవగాహన కల్పించారు. ప్రధానంగా ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్లు లీక్ అవడంతోపాటు ఫైర్ అయినప్పుడు, ఆయిల్ ఫైర్స్, ఎలక్ట్రికల్ ఫైర్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారి మాబుసుబహాన్, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## జనగణనలో భాగస్వాములు కండి

- తహాశీల్దార్ శ్రీనివాసరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న తహాశీల్దార్

ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

జనగణన - 2027 మెదటి దశ ప్రక్రియలో ప్రజలు భాగస్వామ్యం కావాలని తహాశీల్దార్ శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ శ్రీనివాసరెడ్డితో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జనగణన చేపట్టేందుకు మండల వ్యాప్తంగా 89 హౌస్ లిస్టింగ్ బ్లాకులుగా విభజించడం జరిగిందన్నారు. ఎన్యుమరేటర్ ఆధ్వర్యంలో ఆయా బ్లాకలలో పర్యటించడం 33 ప్రశ్నలకు సంబంధించిన సమాధానాలను యాప్‌లో అప్‌లోడ్ చేస్తారన్నారు. నేటి నుండి 30 వరకూ ప్రజలు జనగణనకు రూపొందించిన క్యూఆర్‌కోడ్ ద్వారా అన్‌లైన్‌లో స్వీయగణన చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు క్యూఆర్‌కోడ్ గృహాల జాబితా గృహ జనగణన చేసేందుకు నేటి నుండి 15 రోజుల పాటు మీరే స్వయంగా నమోదు చేసుకోవచ్చునన్నారు. అన్‌లైన్‌లో నమోదు చేసుకున్న తరువాత ఎస్‌ఈఐడీ నంబర్ ఇస్తారన్నారు. మే 1 నుండి 30వ తారీఖకు లోగా గృహాల సందర్శన ప్రక్రియ జరుగుతుందన్నారు. అప్పుడు మీ ఎస్‌ఈఐడీని ఎన్యుమరేటర్‌కు తెలియచేయాలన్నారు. ఎన్యుమరేటర్ జనగణనలో నమోదు వివరాలను పరిశీలించి ధృవీకరించడంతో జనగణన ప్రక్రియ పూర్తవుతుందన్నారు. అవగాన కలిగిన ప్రతి పౌరుడు ఈ ప్రత్యేక అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జనగణన ప్రక్రియకు సహకరించాలని కోరారు.

## పట్టుచీరల వ్యాపారులను మోసగించిన తమిళనాడు మహిళ...!

- చెక్ బౌన్స్ కేసులో కోర్టుకు వచ్చిన మహిళను పోలీసులకు అప్పగించిన బాధితులు...!
- కేసు నమోదు చేసిన పోలీసులు...!

ధర్మవరం, ఏప్రిల్ 16,ప్రభాతవార్త



పోలీసుల అదుపులో తమిళనాడు మహిళ

తమిళనాడు రాష్ట్రం నుండి ధర్మవరం వచ్చి అనేకమార్లు పట్టుచీరలను కొనుగోలు చేసి సిల్క్ హౌస్ యజమానులకు 80 లక్షలకు పైగా నగదుకు సంబంధించి చెల్లని చెక్కులు ఇచ్చి ధర్మవరం పట్టుచీరల వ్యాపారులను ముప్పు తిప్పలు పెట్టిన తమిళనాడు మహిళ కలైవాణి గురువారం ఓ చెక్ బౌన్స్ కేసులో ధర్మవరానికి వచ్చిన తమిళనాడు మహిళను గతంలో ఆమెకు చీరలు విక్రయించిన బాధితులు ఆమెను పట్టుకుని వన్ టౌన్ పోలీసులకు అప్పగించారు.

పట్టణానికి చెందిన కొందరు న్యాయవాదులు ఇటువంటి మహిళలకు సహకరిస్తున్నారని బాధిత వ్యాపారస్తులు ఆరోపించడంతో స్టేషన్ ఆవరణంలో స్వల్ప ఆందోళనకర పరిస్థితి ఏర్పడింది. దీంతో బాధిత వ్యాపారస్తులు చెల్లని చెక్కులు ఇచ్చి తమను మోసం చేసిన మహిళపై పోలీసులు కేసు నమోదు చేసి తమకు న్యాయం చేయాలని బాధితులు, చేనేత వ్యాపారస్థులు స్టేషన్ ముందు నిరసన వ్యక్తం చేశారు. తమిళనాడు రాష్ట్రం నమక్కల్ జిల్లా తిరుచాన్ రోడ్ పట్టణంలోని వినయగర్ కోవిల్ వీధిలో శ్రీ కలైవాణి శిల్క్స్ పట్టుచీరల షోరూం నిర్వహిస్తున్న యజమాని కలైవాణి అనే మహిళకు 2023లో పట్టణంలోని పట్టుచీరల వ్యాపారస్థులు దాదాపు రూ.80లక్షల వరకు పట్టుచీరలు విక్రయించారు. ఆ సమయంలో ఆమె వ్యాపారస్థులకు చెక్కులు ఇచ్చారు. కాని అకౌంట్లో డబ్బులు లేకపోవడంతో ఆమెపై ధర్మవరం కోర్టులో చెక్ బౌన్స్ కేసులు వేశారు. ధర్మవరం కోర్టులో గురువారం వాయిదా ఉండటంతో కోర్టుకు హాజరైన కలైవాణిని గుర్తించిన పట్టుచీరల వ్యాపారస్థులు ఆమెను పట్టుకుని వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ కు అప్పగించారు. అనంతరం మాకు న్యాయం చేయాలని, మా డబ్బులు మాకు ఇప్పించాలంటూ స్టేషన్ ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సీఐ నాగేంద్రప్రసాద్ చేనేత వ్యాపారస్థులను పిలిపించి మాట్లాడి తమిళనాడు మహిళ కలైవాణిపై కేసు నమోదు చేస్తామని చెప్పడంతో చేనేత వ్యాపారస్థులు శాంతించారు. చివరకు వారి వివరాలు సేకరించి కేసు నమోదు చేసినట్టు ఒకటవ పట్టణ పోలీసులు తెలిపారు.

## స్వీయ జన గణనను సద్వినియం చేసుకోండి

అగళి ఏప్రిల్ 16 ప్రభాతవార్త

స్వీయ గణన జన గణనను ఈనెల 16 నుండి 30వ తేదీ వరకు దీనిపై అవగాహన కల్పించడంతోపాటు వ్యక్తులు తమ వ్యక్తిగత వివరాలను కుటుంబ వివరాలను ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని దీన్ని సద్వినం చేసుకోవాలని తాసిల్దార్ సుబ్బారావు తెలిపారు జనగణన 2027 కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం మొదటిసారి స్వీయ గణన ప్రక్రియను మొదలు పెడతామన్నారు ఈ కార్యక్రమంలో ప్రజలు తమవ్యక్తిగత వివరాలతో పాటు కుటుంబ వివరాలను ఆన్లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవచ్చున్నారు ఈ కార్యక్రమం డివిజన్లో ఏప్రిల్ 16 నుండి 30వ తేదీ వరకు అవగాహన మరియు అమలు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తాసిల్దార్ సుబ్బారావు తెలిపారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్ ఐ చంద్రశేఖర రావు తెలిపారు

## క్రీడాకారిణి శైలజకి చేయుతనందించిన మానసధార సేవా సంస్థ

కదిరి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



ఆర్థిక సాయం అందజేస్తున్న ఎంఎస్ కిరణ్

కదిరి రూరల్ పరిధిలోని ఎరుకలవాండ్ల పల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న క్రీడాకారిణి శైలజకి హరీష్ స్కూల్స్ వారు నిర్వహిస్తున్న మానసధార సేవా సంస్థ ద్వారా ఆ పాఠశాల కరస్పాండెంట్ ఎం.ఎస్ కిరణ్ గురువారం రూ.15 వేలు చేయూత నందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుమ్మరవాండ్ల పల్లికి చెందిన ప్రసన్నకుమార్, చంద్రకళ దంపతుల కుమార్తె శైలజ సౌత్ ఏషియన్ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశం తరుపున శ్రీలంకలోని కొలంబోలో ఈనెల 24వ తేదీన జరిగే అంతర్జాతీయ గోల్ షాట్ బాల్ పోటీలలో పాల్గొంటుందని, అందుకుగాను తమవంతుగా చేయూత అందించామని తెలిపారు. అంతేకాకుండా శైలజకి తమ పాఠశాలలో గత రెండు సంవత్సరాలుగా ఉచితంగా విద్యనందిస్తున్నామని చెప్పారు. భారతదేశం జట్టు తరుపున శైలజ క్రీడలో అత్యంత ప్రాముఖ్యతను ప్రదర్శించి విజయంతో తిరిగి రావాలని ఆయనతో పాటు మానసధార సేవా సంస్థ నిర్వాహకులు ఎం.ఎస్. ప్రశాంత్ ఆకాంక్షించారు. అదేవిధంగా భవిష్యత్తులో శైలజ ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆశీర్వదించారు.

## పిల్లిగుండ్లలో డ్రైనేజీ కాలవలను ఏర్పాటు చేయండి

- గ్రామ సభలో అధికారులను కోరిన ఎంపీటీసీ,నాయకులు.

అనంతపురం రూరల్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



గ్రామ సభలో మాట్లాడుతున్న డిప్యూటీ ఎంపీడీవో వెంకటనాయుడు

గ్రామంలో గల ప్రతి సమస్యను పరిష్కరిస్తాం డిప్యూటీ ఎంపీడీఓ, స్పెషల్ ఆఫీసర్ వెంకట నాయుడు ,కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయితీ అభివృద్ధి అధికారి యు.హీద యతుల్లా పేర్కొన్నారు. గురువారం అనంత రూరల్ మండల పరిధిలోని కక్కల పల్లి కాలనీ గ్రామ పంచాయితీ సచివాలయంలో డిప్యూటీ ఎంపీడీఓ,స్పెషల్ ఆఫీసర్ వెంకటనాయుడు అధ్యక్షతన కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ అభివృద్ధి అధికారి యు. హీదయ తుల్లా,సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలతో కలిసి గ్రామసభ నిర్వహించి గ్రామంలో ఏమేమి అభివృద్ధి కార్యక్రమాలు చేశామనే విషయాలను ఆయన గ్రామ ప్రజలకు చదివి వినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో నిర్మించడంతోనే ఇప్పుడు మనం రాజ్యాంగ హక్కులను పొందుతున్నా మన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజునదేశవ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే ఇక్కడ గ్రామసభ నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామంలో అభివృద్ధి పనులు కావాలన్నా, అదేవిధంగా ఎటువంటి సమస్యలు ఉన్న గ్రామంలోని నాయకులతో పాటు ప్రజలు తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలపడంతో నాయకులు పిల్లి గుండ్ల కోటర్స్ లో డ్రైనేజ్ కాలువలు ఏర్పాటు చేయాలని కోరుతూ అధికారులకు అర్జీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ, నాయకులు, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు, గ్రామ ప్రజలు, పంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లి బిడ్డ పౌష్టిక ఆహారం తీసుకోవాలి

-సోమలదొడ్డి ఎంపీటీసీ రాయల్ లక్ష్మీవిశ్వనాథ్

- సోమలదొడ్డి అంగన్‌వాడి కేంద్రంలో పోషణ పక్వాడ

అనంతపురం రూరల్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్ మండల పరిధిలోని సోమలదొడ్డి గ్రామ పంచాయతీ లోని ప్రతి గర్భవతి, బాలింత, బిడ్డలు పౌష్టిక ఆహారము తీసు కోవాలని ఎంపీటీసీ రాయల్ లక్ష్మీ విశ్వనాథ్ తెలిపారు. గురువారం గ్రామంలోని సచివాలయం సమీపంలో ఉన్న అంగన్ వాడి కేంద్రంలో సీడీపీఓ ఉమాశంకరమ్మ ఆధ్వర్యంలో ఆదేశాల మేరకు సూపర్వైజర్ నాగ రత్నమ్మ ఆధ్వర్యంలో పోషణ పక్వాడా అను కార్యక్రమము నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో భాగంగా నాగరత్న పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యత,గర్భవతులకు గర్భం నిలిచినప్పటినుండి తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు బాల్య వివాహాలు గురించి మరియు ఎండల వలన కలిగే నష్టాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాయల్ లక్ష్మి విశ్వనాథ్, తల్లులు, కార్యకర్తలు శ్యామలాదేవి, చంద్ర కళావతి, శుభ, నందిని తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పాలపాటి దీన్నే ఆలయ ఉండి లెక్కింపు

నల్లచెరువు ఏప్రిల్ :16 ప్రభాత వార్త



స్వామివారి హుండీ ని లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

నల్లచెరువు మండలం పరిధిలోని ప్రత్యక్షగాంచిన శ్రీ పాలపాటి దీన్ని ఆంజనేయస్వామి దేవస్థానం నందు ధర్మాదాయ దేవాలయ శాఖ ఆలయ ఈవో బి నరసింహారాజు ఆధ్వర్యంలో గురువారం స్వామి వారి శాశ్వత హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు 1,34,828/ రూపాయలు భక్తులు సమర్పించిన కానుకలు ఈ మొత్తం వచ్చినది. ఆలయ ఈ ఓ బి. నరసింహ రాజు తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో కర్నూల్ డీసీ ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ మహేష్, ఆలయ అర్చకులు నాగరాజు దాస్, రెడ్డప్ప దాసు, భజన బృందం సభ్యుడు సూర్యనారాయణ సిబ్బందిభక్తాదులు పాల్గొన్నారు.

## పారా మెడికల్ ఐక్యవేదిక కో కన్వీనర్‌గా నరేంద్ర ప్రసాద్

ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల ఐక్యవేదిక రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కో కన్వీనర్‌గా స్థానిక పిహెచ్‌సిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున ్న కంచం నరేంద్ర ప్రసాద్ ఎంపిక చేసినట్లు చైర్మెన్ కోటేశ్వర్‌రావు ఒక ప్రకటనలో తెలియచేశారు. బుధవారం విజయవాడ ప్రెస్ క్లబ్‌లో ఐక్యవేదిక జాయింట యాక్షన్ కమిటీ ఎంపిక జరిగింది. వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్న స్టాఫ్ నర్స్, ల్యాబ్ టెక్నీషియన్స్, ఫార్మసిస్టులు, రేడియోగ్రాఫర్స్, ఈఎంటి టెక్నీషియన్లు ఇతర పారామెడికల్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పాటుపడతామని నరేంద్ర ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. నరేంద్ర ప్రసాద్ ల్యాబ్ టెక్నీషియన్ వెల్ఫేర్ అసోషియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కూడా కొనసాగుతున్నారు.

06ATP27_06ATP27.qxd 16-04-2026 PM 10:44 Page 1



## టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రంగయ్యకు పలువురు అభినందనలు

రామగిరి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



రంగయ్యకు స్వీట్లను తినిపిస్తున్న అభిమానులు

మండలంలోని శ్రీహరిపురం గ్రామానికి చెందిన కుంటి మద్ది రంగయ్యకు టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శిగా ఎన్నిక కావడంతో ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఆయన స్వగ్రామమైన శ్రీహరిపురంకు వెళ్లి ఆయన అభిమానులు, టిడిపి కార్యకర్తలు ఆయనకు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. అనంతరం రంగయ్య మాట్లాడుతూ.. తనకు ప్రోత్సాహం అందించిన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ నాపై నమ్మకంతో టిడిపి అదిష్టానం ఈ పదవికి ఎంపిక చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. తాను పార్టీకి, కార్యకర్తలకు ఎప్పుడు అందుబాటులో ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఆయన ఎమ్మెల్యే పరిటాల సునీత, హిందూపురం ఎంపి పార్థసారధిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## స్పందించు సాయం అందించు కార్యక్రమంలో ఆర్డిటి సంస్థ



స్పందించు సాయం అందించు కార్యక్రమంలో జడ్పిటిసి సహాయం అందిస్తున్న దృశ్యం

అగళి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అగళిలో గురువారం ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ వారు స్పందించు సాయం అందించు కార్యక్రమాన్ని నిర్వహించారు. జడ్పిటిసి ఉమేష్, శ్రీదేవి, స్పందించు సాయం అందించు కార్యక్రమానికి రూ.5వేలు ఆర్డిటి ఏటిఎల్ ఓబుళేసు, వారి సిబ్బందికి అందజేశారు. కులాలు, మతాలకు అతీతంగా ఆర్డిటి సంస్థ వారికి స్పందించు సాయం అందించు కార్యక్రమం ద్వారా తమకు తోచిన సాయాన్ని అందించాలని జడ్పిటిసి ఉమేష్ కోరారు. పేద కుటుంబాల అభివృద్ధి కోసం ఆర్డిటి సంస్థ పని చేస్తుందని తెలిపారు. మీ అందరి సహకారం వల్లే సంస్థ మనుగడ సాగిస్తోందని తెలిపారు. అలాగే ఈ ప్రాంతంలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు ఆర్డిటి సంస్థ దృష్టికి తెస్తే వారికి ఈ కార్యక్రమం ద్వారా తీసుకుని వారికి మంచి భవిష్యత్తును కల్పిస్తామని అన్నారు. దాతల సహకారంతో ఇలాంటి అనాధలకు చేయూతనందిస్తామని ఏటిఎల్ ఓబుళేసు అన్నారు. ఈ కార్యక్రమానికి సహాయం చేసిన వారికి ఏటిఎల్ కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ లక్ష్మీవిద్యానికేతన్ ప్రవేట్ పాఠశాల తనిఖీ

రొళ్ల ఏప్రిల్ 16(ప్రభాతవార్త):



పాఠశాలలో రికార్డులను పరిశీలిస్తున్న ఎంఈఓ దృశ్యం

మండలంలోని శ్రీలక్ష్మీవిద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ పాఠశాలను గురువారం మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను, అసెస్మెంట్ బుక్స్, హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు, తదితరాలను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. ఉపాధ్యాయులకు విలువైన సలహాలు, సూచనలను అందించారు. కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయులు శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ నిధుల వినియోగంపై శ్వేతపత్రం విడుదలచేయాలి...!

### మున్సిపల్ వార్డుల విభజనలో ఎస్సీలకు 7, ఎస్టీలకు 1 వార్డులు కేటాయించాలి...!

### ధర్మవరం కాంగ్రెస్ పార్టీనాయకుల డిమాండ్...!

ధర్మవరం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నియోజవర్గనాయకులు తంపర్తిపరమేశ్

మున్సిపల్ వార్డుల విభజనలో ఎస్సీలకు 7, ఎస్టీలకు 1 వార్డు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీనియోజకవర్గ నాయకులు తుంపర్తి పరమేశ్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... ధర్మవరం మున్సిపాలిటీలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వార్డుల పునర్విభజన జరగాలని ముఖ్యంగా ఎస్టీ, ఎస్సీలకు సామాజిక వర్గాలకు జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా పట్టణంలో అంబేడ్కర్ భవన నిర్మాణానికి ప్రభుత్వం వెంటనే స్థలంకేటాయించాలన్నారు. జ్వాలాపురం లక్ష్మీనరసింహస్వామి వారి భూమిలోని సర్వేనెం బర్ 55507, 09 పరిదిలో ఉన్న 11.55 ఎకరాల స్థలం భవన నిర్మాణానికి ఎంతో అనువైనదన్నారు. గత రెండేళ్లగా మున్సిపాలిటీలో నిదుల వినియోగం అస్తవ్యస్థంగా ఉందని, ప్రజల సొమ్మును దుర్వినియోగం అవుతోందని ఆరోపించారు. ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేసేందుకు ప్రభుత్వం వెంటనే మున్సిపల్ నిధులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి పర్యటనల పేరుతో రోడ్లపై సున్నం చల్లడం వల్ల వాహనదారులు, బాటసారులు కళ్లమంటలతో, శ్వాస ఇబ్బందులతో అసౌకర్యానికి గురవుతున్నారన్నారు.

## మరొక మారు వాయిదాపడ్డ బియ్యం బేడల వేలం..!

### -వేలంలో పాల్గొనేందుకు ముందుకురాని పాటదారులు

ఉరవకొండ, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

మండలపరిధిలోని ప్రసిద్ధపుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గురువారం నిర్వహించిన బియ్యం బేడలు విక్రయించుకొను హక్కు బహిరంగ వేలం మరొకమారు వాయిదా పడింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు ఆధ్వర్యంలో ధర్మకర్తల మండలి సమక్షంలో వేలం నిర్వహించగా వేలంలో పాల్గొనడానికి పాటదారులెవ్వరూ రాకపోవడంతో వేలంను వాయిదా వేసినట్లు ఈవో ప్రకటించారు. ఇప్పటికే బియ్యం, బేడల వేలం పలుమార్లు వాయిదా పడటం విశేషంగా చెప్పాలి.



వేలం నిర్వహిస్తున్న ఆలయ ఈవో సాకే రమేష్‌బాబు తదితరులు

## "బడి లో చేరుదాం బాగుపడదాం" పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, విద్యాశాఖ అధికారులు

పుట్టపర్తి(కలెక్టరేట్) ఏప్రిల్ 16, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించడంలో భాగంగా "బడిలో చేరుదాం-బాగుపడదాం" అనే పోస్టర్లను గురువారం జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తప్పనిసరిగా ఈనెల 16వ తేదీ నుండి 23వ తేదీ వరకు షెడ్యూల్ ప్రకారం ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్ఎంటిలు, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్ అందరూ బాధ్యతగా ఈ ప్రక్రియలో పాల్గొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదుకు సంబంధించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి కృష్ణప్ప, సమగ్ర శిక్ష అకాడమిక్ మానిటరింగ్ అధికారి, పుట్టపర్తి, కొత్తచెరువు మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు

## వెట్టి చాకిరి ఇంకెన్నేళ్ళు చేయాలి ప్రభు

### జేఏసీ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి

### మహా పాదయాత్ర జయప్రదం చేయండి



పోస్టర్లు విడుదల చేస్తున్న జేఏసీ నాయకులు దృశ్యం

అమరాపురం ఏప్రిల్ 16 ప్రభాతవార్త

జిల్లా విద్య శాఖ సమగ్ర శిక్ష ఉద్యోగుల విట్టి చాకిరిని ప్రభుత్వం ఇంకా ఎన్ని ఏండ్లు చేయించుకుంటుందని జేఏసీ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి, జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు ఓబులేసులు ఆరోపించారు. సమగ్ర శిక్షణ కార్యక్రమాన్ని గత 21సంవత్సరాల నుండి రాష్ట్రంలోని అన్ని మండలాల్లోని మండల విద్యాశాఖ కార్యాలయం నందు, ప్రతి ఉన్నత పాఠశాల నందు, భవిత కేంద్రాల నందు కేజీబీవీ పాఠశాల నందు అలాగే జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయం నందు ఇలా 18విభాగాల ఉద్యోగులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్లు మండల్ లెవెల్ అకౌంటెంట్లు, మెసెంజర్లు, క్లస్టర్ రిజర్వు మొబైల్ టీచర్లలు, టిఆర్పీలు లు, ఫిజియోథెరఫిస్ట్ లు, ఆయాలు, పార్ట్ టైం ఇన్సక్టర్స కేజీబీవీ పాఠశాలల్లో ప్రిన్సిపాల్స్ , సిఆర్టిలు , పీజీటీ లు టీచింగ్ ,నాన్ సిబ్బంది తదితరులు చాలీచాలని జీతాలతో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ విధానంలో పని చేసుకున్నట్లు వరకు పేర్కొన్నారు..గత ఈ వైకాపా ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా జేఏసీ ద్వారా 22రోజులు మా సమస్యలపైనా సమ్మె చేసాము. ఆ సమయంలో ప్రస్తుత కూటమి కూటమి నాయకులు మా సమ్మె శిబిరానికి వచ్చి మన ప్రభుత్వం వచ్చిన వెంటనే మీకు జీతాలు పెంచి అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అయితే 2సంవత్సరాలు గడిచిన ఒక్క రూపాయి జీతం కూడా కూడా పెంచలేదు. ఇందుకు నిరసనగా ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి మా బాధలు చెప్పుకోవడానికి మే 15వ మంత్రి నారా లోకేష్ ఇంటికి పాదయాత్రగా వెళ్తున్నాము. ఇప్పటికైనా మంత్రి లోకేశ్ మా సమస్యలు పరిష్కరించే విదంగా చూడాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని తెలియజేస్తున్నాము. పోరుబాట మహాపాదయాత్ర పోస్టర్లను ఈ సందర్భంగా విడుదల చేశారు . ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ప్రసాద్ , రాజా రమేష్, మంజునాథ్, ఓబులరాయ, నరసింహ మూర్తి, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరేశలింగం పంతులు జయంతి

బుక్కపట్నం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఇంచార్జ్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు

మండల కేంద్రమైన బుక్కపట్నంలోని శ్రీ సత్య ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ కే శ్రీనివాసులు అధ్యక్షతన కందుకూరి వీరేశలింగం పంతులు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం పంతులుగారు నవ నవయుగ వైతాళికుడు, సంఘసంస్కర్త అని కొనియాడారు. ఆడపిల్లలు చదువుకోవడం పాపమని అనుకునే ఆ రోజుల్లో ప్రత్యేక పాఠశాలలు స్థాపించారనీ, వితంతువుల కన్నీళ్లను తుడవడానికి మొదటి వితంతు వివాహం జరిపించాడు అని తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులు విద్యార్థినీ, విద్యార్థులు ఆయన అడుగుజాడల్లో నడుస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ రాజ మహమ్మద్, డాక్టర్ ఓబులేసు , నాగేంద్ర, ఆనంద్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ పట్టణ నూతన కార్యవర్గం ఎన్నిక

గుంతకల్లు, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



ఏపీటీఎఫ్ పట్టణ నూతన కార్యవర్గం

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) పట్టణ నూతన కార్యవర్గాన్ని గురువారం స్థానిక సర్దార్ వల్లభాయ్ పటేల్ పురపాలక ప్రాథమిక పాఠశాలలో ఎన్నుకున్నారు. ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శేషఫణిరాజు, స్టేట్ కౌన్సిలర్ లక్ష్మీప్రసాద్ పరిశీలకులుగా వ్యవహరించారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎంకే.రాజేష్, కే.లక్ష్మీనారాయణ, గౌరవాధ్యక్షులుగా రవికుమార్, ఉపాధ్యక్షులుగా బిఎల్.జ్యోతి, సలీం, కార్యదర్శులుగా కే.రంగస్వామి, కే.రామచంద్ర ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ పట్టణ పరిధిలోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

## బెంగళూరులో...వైఎస్ జగన్‌ను కలిసిన సురేందర్‌రెడ్డి

గోరంట్ల, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



వైఎస్ జగన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సురేందర్‌రెడ్డి

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని బెంగళూరులోని జక్కూర్ ఎయిర్‌పోర్ట్‌లో వైకాపా మండల నాయకులు, వెంకటరమణపల్లి పంచాయతీ కన్వీనర్ సురేందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్‌తో పాటు స్థానిక పార్టీ నాయకులు శ్యామ్‌సుందర్‌రెడ్డి, రాజేష్ తదితరులు వైఎస్ జగన్‌ను కలిసినట్లు తెలిపారు.

## కిటకిటలాడిన ఉరవకొండ అన్న క్యాంటిన్

### -5 రూపాయల ఫలహారం, భోజనానికి ఎగబడ్డ పేదలు



మధ్యాన్నం భోంచేస్తున్న ప్రజలతో కిటకిటలాడుతున్న అన్న క్యాంటిన్

ఉరవకొండ, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

పట్టణంలోని బుధవారం నూతనంగా ప్రారంభమైన అన్న క్యాంటిన్ కిటకిటలాడింది. 5 రూపాయల ఫలహారం, మధ్యాన్న భోజనం కోసం గురువారం పేదలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. క్యూలైన్లలో వేచి ఉండి



టోకెన్ల కోసం ఎగబడుతున్న దృశ్యం

టోకెన్లు తీసుకొని భోంచేయడం కనిపించింది. ఉరవకొండ అన్న క్యాంటిన్‌లో ప్రస్తుతం ఉదయం ఫలహారం, మధ్యాన్నం భోజన సౌకర్యం అందుబాటులో ఉండగా త్వరలో రాత్రి భోజనం కూడా అందుబాటులోకి రానుందని తెలిసింది. పలువురు పేదలు మాట్లాడుతూ బయట హోటళ్లలో ఒక భోజనం 80 నుంచి 100 రూపాయలు ఉందని ఇక్కడ 5 రూపాయలకే భోజనం అందిస్తుండటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అన్న క్యాంటిన్ అందుబాటులోకి రావడంవల్ల డబ్బులులేని ఎవరూ పస్తులుండే పరిస్థితులు తొలగిపోయాయని చెబుతున్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా అనిమేటర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ



ఆని మీటర్లకు స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్

పుట్టపర్తి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ సేవలను బలోపేతం చేయడమే లక్ష్యంగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ చేతుల మీదుగా గురువారం గ్రామ సంఘం అనిమేటర్లకు 5జి స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు. స్థానిక కలెక్టరేట్‌లో సెర్ప్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పుట్టపర్తి, కొత్తచెరువు ప్రాంతాలకు చెందిన అనిమేటర్లకు ఈ ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రభుత్వం 100 శాతం నిధులతో అందజేసిన ఈ ఫోన్లు ప్రభుత్వ యాప్‌ల నిర్వహణను సులభతరం చేస్తాయన్నారు. దీనివల్ల స్వయం సహాయక సంఘాల కార్యకలాపాల్లో పారదర్శకత పెరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 1,311 మంది అనిమేటర్లకు ఈ ఫోన్లను పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.ఎన్. నరసయ్య, డీపీఎం సత్యనారాయణ, ఏపీఎంలు, వి.ఓ.ఏలు పాల్గొన్నారు.

## పుట్టపర్తి కేజీబీవీ లో 94 శాతం ఉత్తీర్ణత..

కొత్తచెరువు ఏప్రిల్ 16 ప్రభాతవార్త



డి. రజియా, బి. సాయి దుర్గ , పి. నాగజ్యోతి

శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి కేజీబీవీ జూనియర్ కాలేజ్ నందు విద్యార్థినిలు ఎం పి హెచ్ డబ్ల్యు గ్రూపు లో ప్రథమ, ద్వితీయ సంవత్సరం లో 94 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని ప్రిన్సిపాల్ జే. నాగ సుప్రజ తెలిపారు కేజీబీవీ లో ఎం పి హెచ్ డబ్ల్యు ( )గ్రూపు ప్రథమ సంవత్సరం 31 మంది బాలికలకు గాను 29 మంది ఉత్తీర్ణత సాధించి 94 శాతం నమోదు అయింది. అలాగే ద్వితీయ సంవత్సరం ఎం పి హెచ్ డబ్ల్యు గ్రూపు లో 32 మంది బాలికలకు గాను 30 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 94 శాతం నమోదైనది. ద్వితీయ సంవత్సరం ఎం పి హెచ్ డబ్ల్యు గ్రూపులో టాపర్లు..డి .రజియా(966), బి సాయి దుర్గ (958) పి .నాగజ్యోతి (928) ప్రథమ సంవత్సరం ఎం పి హెచ్ డబ్ల్యు గ్రూప్ లో టాపర్లు.. యు .వెన్నెల ( 472 ), కే సాయి లీల బాయి (466),బి. హర్షిని (466) ఎం అమృత (460) తదితర విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించారు విద్యార్థులందరినీ పిజిటి లు సమగ్ర శిక్ష అసిస్టెంట్ జి సి డి ఓ అనిత ప్రిన్సిపాల్ నాగ సుప్రజ పిజిటి లు బాలికలను ప్రత్యేకంగా అభినందించారు



యు. వెన్నెల , బి.హర్షిని , కే.సాయి లీలా బాయి

## భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి జాయింట్ కలెక్టర్ మోర్య భరద్వాజ్

పుట్టపర్తి (కలెక్టరేట్), ఏప్రిల్ 16, ప్రభాతవార్త



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ మోర్య భరద్వాజ్

పరిశ్రమలకు భూసేకరణ ప్రక్రియ వేగాంతం చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా సంయుక్త కలెక్టర్ మోర్య భరద్వాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కన్ఫారెన్స్ హాలు నందు ఆయన రెవెన్యూ అధికారులు (ఆర్డీవో లు), ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ , తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పారిశ్రామిక పార్కులు, ఎంఎస్ఎంఈ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనులను సత్వరమే పూర్తి చేయాలని జెసి ఆదేశించారు. పారిశ్రామిక అవసరాలకోసం చేపట్టిన భూసేకరణ ప్రక్రియలో జాప్యంలేకుండా నిర్ణీత సమయంలోగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఇప్పటికే స్వాధీనంచేసుకున్నభూములను ప్రభుత్వ నిబంధనలు, తాజాజీవోలప్రకారం తక్షణమే ఏపీఐఐసీ పేరుమీద మ్యుటేషన్ చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న భూ వ్యవహారాలను త్వరితగతిన పరిష్కరించి, నివేదికలుసమర్పించాలన్నారు. అధికారులుసమన్వయంతో పనిచేసి పారిశ్రామిక అభివృద్ధికి అవసరమైన భూములను అప్పగించే ప్రక్రియలో ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు.

## ఆర్‌డీఓ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

శ్రీ సత్యసాయి జిల్లా, ఏప్రిల్ 16, ప్రభాతవార్త ప్రతినిధి



పుట్టపర్తి ఆర్డీవో కార్యాలయంలో రికార్డులు పనిచేస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ గురువారం పుట్టపర్తిలోని రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్ డి ఓ) కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయ నిర్వహణ, రికార్డుల నమోదు ,ప్రజా సమస్యల పరిష్కార ప్రక్రియను ఆయన నిశితంగా పరిశీలించారు. కార్యాలయ సిబ్బంది హాజరును తనిఖీ చేసి, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. భూమి వివాదాలు, మ్యుటేషన్లు మరియు ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దస్త్రాలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే అర్జీలను గడువులోగా పరిష్కరించి, బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. కార్యాలయంలోని రికార్డు రూమును పరిశీలించి, దస్త్రాలన్నీ క్రమ పద్ధతిలో కంప్యూటరీకరణ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వసేవలు ప్రజలకు పారదర్శకంగా, వేగంగాఅందాలని, కార్యాలయానికివచ్చే సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేయకూడదని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. ఈ తనిఖీలో ఆర్‌డీఓ సువర్ణ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శుచి, శుభ్రతతో ఆలయంలోనే శ్రీవారి లడ్డు ప్రసాదం తయారీ

### -లక్ష్మినరసింహస్వామి ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ రేగటి నాగరాజు

ఉరవకొండ, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ రేగటి నాగరాజు

భక్తుల సౌకర్యార్థం వారి విశ్వాస పరిరక్షణ దృష్ట్యా శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని అత్యంత శుచి, శుభ్రతతో ఆలయ ఆవరణంలోనే తయారు చేయించాలని నిర్ణయించడం జరిగిందని మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ రేగటి నాగరాజు తెలిపారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు, ధర్మకర్తల మండలితో సభ్యులతో సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని గురువారం ఆయన వెల్లడించారు. భక్తులకు అందించే శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని వేదోక్త విధానాలతో బ్రాహ్మణులచేత తయారు చేయించి భక్తులతో పవిత్రతతో కూడిన ప్రసాదాన్ని అందించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇకపై భక్తులు స్వామివారి దర్శనానంతరం శుభ్రమైన, రుచికరమైన, పవిత్రమైన లడ్డు ప్రసాదాన్ని ఆలయ ప్రాంగణంలోనే సులభంగా పొందగలరన్నారు. ఈ సదుపాయం త్వరలోనే అందుబాటులోకి రానుందని ఛైర్మెన్ వెల్లడించారు. ఈ నిర్ణయం ద్వారా భక్తులకు మరింత విశ్వాసం, ఆనందం కలగడమే కాకుండా ఆలయ ప్రతీష్టను మరింతగా ఇనుమడింపజేస్తుందని రేగటి నాగరాజు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మున్సిపల్ కార్మికుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు

### ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బారాయుడు

పెనుకొండ ఏప్రిల్ 16 ప్రభాతవార్త



ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సమావేశం దృశ్యం



జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కరణ్

రాష్ట్రంలో మున్సిపల్ శాఖలో పారిశుధ్య కార్మికులు, ఇంజనీరింగ్ కార్మికులు సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారాయుడు పేర్కొన్నారు. గురువారం పెనుగొండ పట్టణంలో గణేష్ ఫంక్షన్ హాల్ లో శ్రీ సత్యసాయి జిల్లా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రథమ మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏ ఐ టి యు సి అనుబంధ సంఘం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బారాయుడు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మున్సిపాలిటీలో అనేక సంవత్సరాల నుంచి పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వాలు వారికి ఏమాత్రం సమాన పనికి సమాన వేతనం అమలు చేయకుండా పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించకుండా కాంట్రాక్ట్ కింద, ఔట్సోర్సింగ్ కింద నియమిస్తున్నారని అదే విధంగా రిటైర్డ్ అయిన వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు, విధులు నిర్వహిస్తూ మరణించిన వారి కుటుంబ సభ్యులకు అదే మున్సిపాలిటీలో ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వాలు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దీనివల్ల ఇన్ని సంవత్సరాలు పని చేసి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని కావున పోయిన గవర్నమెంట్ మున్సిపల్ కార్మికులతో ఒప్పందం చేసుకున్న నిర్ణయాలను కూటమి ప్రభుత్వ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలో పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. జిల్లా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం నూతన కమిటీ ఎన్ని కజిల్లా గౌరవ అధ్యక్షులుగా డి ఆంజనేయులు జిల్లా అధ్యక్షులుగా కదిరి సూరి ,జిల్లా ప్రధాన కార్యదర్శిగా హిందూపురం బండి ఆనంద్ రాజు ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా పెనుకొం డకరణ్, కోశాధికారిగా కదిరి నాగరాజు, వీరితోపాటు తొమ్మిది మందిని సహాయ కార్యదర్శులు ఉపాధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ ఎస్ వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలస్వామి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లికార్జున మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## రైతు బిడ్డ బిల్లే సౌజన్య మట్టిలో మాణిక్యం

### ఇంటర్లో అత్యధిక మార్కులు

కనగానపల్లి ఏప్రిల్ 16 ప్రభాతవార్త



బిల్లే సౌజన్య

మండల పరిధిలోని తల్లిమడుగుల గ్రామానికి చెందిన రైతు బిల్లే ముత్యాలు కుమార్తె బిల్లే సౌజన్య ఇంటర్ ఫస్ట్ ఇయర్ బైపిసి లో 447/455 అత్యధిక మార్కులు సాధించింది. గుడిబండ ప్రభుత్వ ఎం జె పి కళాశాల చదువుతున్న ఈ విద్యార్థిని పదవ తరగతి కనగానపల్లి ప్రభుత్వ మోడల్ స్కూల్లో 540 అత్యధిక మార్కులతో పాసయ్యింది. ఇంటర్లో సామాన్య రైతు కూతురు బిల్లే సౌజన్యకు అత్యధిక మార్కులు రావడం పట్ల మండల ప్రజలు ఆ విద్యార్థినిని అభినందిస్తున్నారు.

09ATP27_09ATP27.qxd 16-04-2026 PM 10:46 Page 1



# లత్తవరం కొండపైగల లక్ష్మినరసింహస్వామి ఆలయానికి రోడ్డు నిర్మాణం పూర్తి

## - 40 రోజులపాటు జరిగిన నిర్మాణ పనులు, హిటాచీ, జేసీబీ డ్రైవర్లకు సన్మానం

ఉరవకొండ, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



నూతన రోడ్డును పరిశీలిస్తున్న మాజీ సర్పంచ్ బోదపాటి గోవిందప్ప తదితరులు

మండల పరిధిలోని లత్తవరం గ్రామం కొండపై వెలసిన లక్ష్మినరసింహస్వామి ఆలయానికి నూతన రోడ్డు నిర్మాణం పనులు పూర్తి అయ్యాయి. గ్రామ మాజీ సర్పంచ్ బోదపాటి గోవిందప్ప, టీడీపీ నాయకుడు కొర్రపాటి మల్లికార్జున ఆధ్వర్యంలో కొండపైకి రోడ్డు నిర్మాణ పనులు 40 రోజులపాటు నిర్విరామంగా కొనసాగాయి. రోడ్డు పనులు పూర్తి అయిన సందర్బంగా రోడ్డు నిర్మాణంలో పాల్గొన్న హిటాచీ, జేసీబీల డ్రైవర్లను గ్రామస్థులతో కలిసి మాజీ సర్పంచ్ బోదపాటి గోవిందప్ప సన్మానించారు. కాగా ఇటీవలి కొండపైగల లక్ష్మినరసింహస్వామి ఆలయంలో నూతనంగా విగ్రహాల ప్రతిష్టాపన జరిగిన విషయం తెలిసిందే.



జేసీబీ డ్రైవర్లను సన్మానిస్తున్న దృశ్యం

# వడదెబ్బను నిర్లక్ష్యం చేస్తే ప్రాణాంతకం కావచ్చు

## -డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటరమణ

ఉరవకొండ, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటరమణ

వడదెబ్బవట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అది ప్రాణాంతకం కావచ్చుని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటరమణ అన్నారు. వి.కొకంట్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యాధికారి డాక్టర్ లక్ష్మి చందన పర్యవేక్షణలో గురువారం మండల పరిధిలోని వై.రాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వడదెబ్బపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ వేసవిలో ముఖ్యంగా వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, గర్భవతులు, పంట పొలాల్లో పనిచేసేవారు జాగ్రత్తలు పాటించాలని వారు తొందరగా వడదెబ్బ బారిన పడే అవకాశం ఉంటుందన్నారు. ప్రజలు బయటకు వెళ్లాల్సివస్తే ఉదయం 10 గంటలోపే తమ పనులను ముగించుకోవాలని అత్యవసర పరిస్థితుల్లో అయితేనే తగిన జాగ్రత్తలు పాటిస్తూ బయటకు వెళ్లాలన్నారు. వడదెబ్బకు గురైనట్లు గుర్తిస్తే వోఆర్ఎస్ ద్రావణం తాగాలని సూచించారు. వెంటనే వైద్యులను సంప్రదించి తగిన చికిత్స పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జానకి, సీహెచ్‌వో అరుణకుమారి, ఆరోగ్య సహాయకుడు ప్రసాదరావు, ఏఎన్ఎం రాధిక, ఆశ, కార్యకర్తలు హనుమక్క, లలిత తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పనులను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపిడిఓ

అగళి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



కూలీలతో మాట్లాడుతున్న ఎంపిడిఓ

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం విబిజి రాంజీ ఉపాధి పనులను ఎంపిడిఓ గంగాధర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. దొక్కలపల్లి, ఇనగలూరు గ్రామల్లో జరుగుతున్న ఫీడర్ ఛానెల్ పనులను పరిశీలించారు. కూలీలతో ప్రత్యేకంగా ఎంపిడిఓ మాట్లాడారు. ఈ కార్యక్రమంను పిఏ దేవగిరి ఫీల్డ్ అసిస్టెంట్ మధు తదితరులు ఉన్నారు.

# 19 నుంచి చింతలూరు చెన్నరాయ స్వామి ఉత్సవాలు

రామగిరి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

మండలంలోని పోలేపల్లి సమీపంలో వెలసిన చింతలూరు చెన్నరాయస్వామి ఉత్సవాలు ఈ నెల 19 ఆదివారం నుంచి మంగళవారం వరకు నిర్వహించడం జరుగుతుందని దేవాలయ భక్తులు, పోలేపల్లి, అక్కంపల్లి గ్రామస్థులు తెలిపారు. 1991లో ఒకే రోజు సామివారి గర్భగుడి పూర్తి చేయడంతో అప్పటి నుంచి ప్రతి ఏడాది ఈ ఉత్సవాలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. 20న ఎమ్మెల్యే పరిటాల సునీత చేతుల మీదుగా అక్కంపల్లి నుంచి ఆలయం వరకు రూ.కోటి వ్యయంతో ఏర్పాటు చేసిన సిసి రోడ్డును ప్రారంబించడం జరుగుతుందన్నారు. ఇక్కడ భజనలు, పౌరాణిక నాటకాలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి రోజు అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని భక్తులు ఈ ఉత్సవాలలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# బడిలో చేరుద్దాం బాగుపడదాం విజయవంతం చేద్దాం ఎంఈఓ సత్యనారాయణ

అమరాపురం ఏప్రిల్ 16 ప్రభాతవార్త



ఎంఈఓ సత్యనారాయణ

మండల పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో బడిలో చేరుద్దాం బాగుపడదాం అనే పేరుతో ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించి సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించిన సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆదేశాల మేరకు 16 నుంచి 23వ తేదీ వరకు అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఎన్రోల్మెంట్ నిర్వహించడానికి స్థానిక ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశించినట్లు ఎంఈఓ సత్యనారాయణ తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో ఉన్న బడి వయస్సు గల పిల్లలందరినీ ప్రభుత్వ బడుల్లో నమోదు చేసేందుకు ప్రతి ఉపాధ్యాయుడు చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారి సత్యనారాయణ తెలిపారు. ప్రాథమిక/ప్రాథమికోన్నత పాఠశాలలో 5/తరగతి/8 తరగతి పూర్తి అయిన విద్యార్థులు అందరిని తప్పనిసరిగా ఉన్నత పాఠశాలలో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ఉపాధ్యాయులకు మండల విద్యాధికారి సత్యనారాయణ వెంకటరమణ నాయక్ తెలియజేశారు. జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సి ఆర్ ఎం టి లు, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్, అందరూ బాధ్యతగా ఈ ప్రక్రియలో పాల్గొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# రాయంపల్లి గ్రామంలో అనారోగ్యంతో అంగన్‌వాడీ కార్యకర్త మృతి

## -అంత్యక్రియలకు రూ.15వేలు అందించిన సీడీపీవో డా॥బి.ఎన్.శ్రీదేవి

ఉరవకొండ, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



మృతి చెందిన అంగన్‌వాడీ కార్యకర్త తిమ్మక్క



అంగన్‌వాడీ కార్యకర్త తిమ్మక్క కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందిస్తున్న సీడీపీవో డా॥బి.ఎన్.శ్రీదేవి

మండల పరిధిలోని రాయంపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం-1లో కార్యకర్తగా విధులు నిర్వహిస్తున్న తిమ్మక్క (60) అనారోగ్యంతో మృతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె గురువారం తుదిశ్వాస విడిచారు. విషయం తెలియగానే ఐసీడీఎస్ ఉరవకొండ ప్రాజెక్టు సీడీపీవో డా॥బి.ఎన్.శ్రీదేవి గ్రామానికి చేరుకొని మృతురాలి ఇంటికి వెళ్లి తిమ్మక్క మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తిమ్మక్క అంత్య క్రియల నిమిత్తం ప్రభుత్వం తరపున కుటుంబ సభ్యులకు 15,000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో వెంట అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అరుణ, కార్యకర్తలు అశ్వర్థమ్మ, జ్యోతి, పద్మ, మంజుల, నాగరత్నమ్మ, అరుణమ్మ, సహాయకులు ఉన్నారు.

# అగ్నిప్రమాదాల నివారణకు అప్రమత్తత అవసరం

## -విపత్తు నివారణ, అగ్నిమాపకశాఖ అధికారి ఎ.భీమలింగయ్య

## -మంటలు ఆర్పడాన్ని ప్రయోగాత్మకంగా వివరించిన అగ్నిమాపక దళం





వంటగదిలో గ్యాస్ సిలెండర్ నుండి మంటలు చెలరేగినపుడు ఆర్పడాన్ని ప్రయోగాత్మకంగా వివరిస్తున్న అగ్నిమాపకశాఖ అధికారి ఎ.భీమలింగయ్య సిబ్బంది , ప్రమాదంలో ఇరుక్కున్న వ్యక్తిని మేడపై నుంచి సురక్షితంగా కిందకు దించే విధానాన్ని వివరిస్తున్న దృశ్యం

ఉరవకొండ, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

వంటగదిలో అగ్ని ప్రమాదాల నివారణకు అప్రమత్తత, తగిన జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యమని ఉరవకొండ విపత్తు స్పందన, అగ్నిమాపకశాఖ అధికారి ఎ.భీమలింగయ్య సూచించారు. ఈనెల 14వ తేది నుండి ప్రారంభమైన అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం పట్టణంలోని లక్ష్మినరసింహ కాలనీలో గ్యాస్ అగ్ని ప్రమాదాలు జరిగినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. గ్యాస్ సిలెండర్ నుండి మంటలు చెలరేగినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, ప్రమాదంలో చిక్కుకున్న వారిని మేడపైనుంచి చీరలను వినియోగించి సురక్షితంగా కిందకు ఎలా దించాలి అన్న విషయాలపై ప్రజలకు, గృహిణులకు ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారు. వంటింటి క్రింద, పైభాగాల్లో గాలి, వెలుతురు ఉండేటట్లు చూసుకోవాలని, చెడిపోయిన గ్యాస్ ట్యూబ్‌ను ఐ.ఎస్.ఐ మార్కుగల క్రొత్త ట్యూబ్‌తో మార్చుకోవాలని, ఎల్.పి.జి వాడకం పూర్తీఅయిన వెంటనే రెగ్యులేటర్ వాల్వ ఆపి వేయాలన్నారు. గ్యాస్ లీక్ అవుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే రెగ్యులేటర్ ఆపివేసి, ఆ సమయంలో ఎలక్ట్రికల్ స్విచ్‌లు ఆన్, ఆఫ్ చేయరాదన్నారు. మండుతున్న స్టవ్‌లతో కిరోసిన్ పోయరాదని, వంట చేసే సమయంలో నూలు వస్తువులు, లేదా ఏప్రాన్ ధరించాలన్నారు. దుస్తులకు ప్రమాద వశాత్తు నిప్పంటుకుంటే పరుగెత్తకుండా నేలపై దొర్లడం లేదా దుప్పటి చుట్టుకోవడం చేయాలన్నారు. కాలిన శరీర భాగాల మీద చల్లని నీరు పోయాలన్నారు. తగిన జాగ్రత్తలు పాటించడం ద్వార అగ్నిప్రమాదాలను నివారించుకొని ఆస్తి, ప్రణ నష్టాలు జరుగకుండా చూసుకోవచ్చని కరపత్రాలు పంపిణీ చేశారు.

# ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ, నీటి చలివేంద్రం ఏర్పాటు

## -ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన సబ్ ట్రెజరీ ఆఫీసర్ నాగేంద్రబాబు

ఉరవకొండ, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



మజ్జిగ, నీటి చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్టీవో టి.నాగేంద్రబాబు

ఉరవకొండ తాలుకా ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ప్రధాన రహదారికి పక్కన మజ్జిగ, నీటి చలివేంద్రం గురువారం ఏర్పాటైంది. స్థానిక సబ్ ట్రెజరీ ఆఫీసర్ టి.నాగేంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరైన మజ్జిగ, నీటి చలివేంద్రాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించి ప్రజలకు మజ్జిగ, నీటిని పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతి ఏడాది వేసవిలో మజ్జిగ, నీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు సేవ చేస్తోందని ఇది అభినందనీయమన్నారు. ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె.క్రిష్టప్ప, కార్యదర్శి ఎన్.వెంకటస్వామి మాట్లాడుతూ ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ప్రారంభించిన చలివేంద్రంలో ప్రతిరోజూ ఉదయం మజ్జిగ, ఆపై నీటిని అందించడం జరుగుతుందన్నారు. ప్రజలు చలివేంద్రాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులు తమ్మన్న, పురుషోత్తంరెడ్డి, గులెప్ప, ఎర్రిస్వామి, శ్రీరాములు, దత్తాత్రేయులు, డేవిడ్, ఎర్రిస్వామి, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 23,24 తేదీలలో ఫుట్బాల్, బాక్సింగ్ జిల్లాస్థాయి ఎంపికలు...!

ధర్మవరం, ఏప్రిల్ 16,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాదికార సంస్థ ఆదేశాల మేరకు ఫుట్బాల్, బాక్సింగ్ క్రీడలు ఈ నెల 23,24 తేదీలలో జిల్లాస్థాయి ఎంపికలు నిర్వహిస్తున్నట్టు జిల్లాక్రీడలు అభివృద్ధి అధికారి కిశోర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23న జూనియర్ అండర్15,21 బాలురు, బాలికల ఫుట్బాల్ పోటీలను హిందూపురంలోని ఎంజీఎం హైస్కూల్ క్రీడామైదానంలో జరుగుతాయని, అదేవిధంగా అండర్15, 19 విభాగంలో బాలురు, బాలికలకు బాక్సింగ్ పోటీలను ఈనెల 24న ధర్మవరంలోని కళాజ్యోతి ఇండోర్ స్టేడియంలో జరుగుతాయన్నారు. జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు ఈనెల 28, 30 తేదీలలో విశాఖపట్నం, అనంతపురంలో జరిగే రాష్ట్రస్థాయి టోర్నమెంట్కు పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# రీ సర్వేను తనిఖీ చేసిన ఆర్డిఓ

రామగిరి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

మండల కేంద్రమైన రామగిరి రెవెన్యూ గ్రామంలో జరుగుతున్న రీ సర్వేను ఆర్డిఓ సూర్యనారాయణరెడ్డి గురువారం తనిఖీ చేశారు. క్షేత్రస్థాయికి వెళ్లి అక్కడ జరుగుతున్న రీ సర్వే పనులు పరిశీలించి రైతులతో మాట్లాడారు. రీ సర్వే ఎలాంటి పొరపాట్లు లేకుండా జరగాలని తప్పులకు ఆస్కారం ఇవ్వవద్దని ఆయన రీ సర్వే బృందానికి తెలిపారు. రైతులు కూడా సహకరించి రీ సర్వేకు పిలిచినప్పుడు వారి పొలాల వద్దకు వెళ్లి సహకరించాలన్నారు. ఆర్డిఓ వెంట తహశీల్దారు చెన్నకేశవ నాయుడు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# రొళ్ల నూతన ఎంపీడీవోగా శ్రీనివాసరావు

రొళ్ల ఏప్రిల్ 16(ప్రభాత వార్త):



ఎంపిడివో ను సన్మానిస్తున్న దృశ్యం

మండల పరిషత్ కార్యాలయంలో నూతన ఎంపీడీవోగా శ్రీనివాసరావు, జీఎస్ డబ్ల్యూ డిప్యూటీ ఎంపీడీవోగా బాలకృష్ణ సోమవారం బాధ్యతలు చేపట్టారు. కార్యాలయ సిబ్బంది వారికి పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడు తూ.. మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఇంతకు ముందు ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడీఓ నాగేశ్వరావు శాస్త్రి సెలవుపై వెళ్లడంతో అమరాపురం ఎంపీడీఓ రామారావును ఇంచార్జ్ ఎంపీడీఓగా నియమించారు. అయితే, గుడిబండ ఎంపీడీఓ కేశవరెడ్డి సెలవుపై వెళ్లడంతో రామారావును గుడిబండ మండలానికి ఇంచార్జ్ ఎంపీడీఓగా మార్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమనపల్లిలో పోషన్ పక్వాడ్ కార్యక్రమం



సమావేశంలో మాట్లాడుతున్న సూపర్‌వైజర్ లీలావతి

అగళి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

హనుమనపల్లి, జంగమరపల్లి గ్రామాల్లో ఐసిడిఎస్ శాఖ వారు పోషన్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. హనుమనపల్లి పాఠశాలలో ప్రత్యేకంగా ఈ కార్యక్రమంపై కిశోర బాలికలు, అంగన్వాడి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఐసిడిఎస్ శాఖ పిల్లలకు అందించే పోషకాలను గురించి వివరించడంతోపాటు గర్భిణీ స్త్రీలు, బాలింతలకు, కిశోర బాలికలకు, ఐసిడిఎస్ శాఖ నుంచి మంచి పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షురాలు విక్టోరియా రాణి, నాయకులు రఘు, మంజునాథ్, స్కూల్ టీచర్లు నాగరాజు, గోవిందప్ప, రాజాశేఖర్, అంగన్‌వాడీ కార్యకర్తలు తల్లులు గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

# సర్కారు చదువే భవిష్యత్తుకు పునాది

## -వీధి వీధిలో, ఇంటింటికి తిరుగుతూ విద్యార్థుల తల్లిదండ్రులను చైతన్య పరుస్తున్న వైనం -అడ్మిషన్లకై పల్లెబాట పట్టిన...పాలసముద్రం హైస్కూల్, ప్రైమరీ స్కూళ్ల ఉపాధ్యాయులు



పల్లెబాటకు పిలుపునిచ్చిన ఉపాధ్యాయ బృందం

గోరంట్ల, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



అడ్మిషన్లకై ఇళ్లిళ్లు తిరుగుతున్న ఉపాధ్యాయులు

మండలంలోని పాలసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం అడ్మిషన్ల కోసం ప్రధానోపాధ్యాయులు రామాంజులుయాదవ్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి గోపాల్ హాజరయ్యారు. వీరితోపాటు పూర్వవిద్యార్థులు సోమలింగారెడ్డి, రామచంద్రారెడ్డి, బాలరాజు, విద్యా కమిటీ చైర్మన్, గ్రామ ప్రజలు, పుర ప్రజలు పాల్గొన్నారు. ఇందులో భాగంగా మొదటగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశంపై ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఆ తర్వాత పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎంఈఓ గోపాల్ కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రజలు అందరూ గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాల సౌకర్యాలు మరియు విశిష్టతలు వివరిస్తూ పాఠశాలలో విద్యార్థుల్ని చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. మొదటగా ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్‌కుమార్‌నుకలిసి అందులో 5వ తరగతి చదువుతున్న 21మంది విద్యార్థులను ఉన్నత పాఠశాలలో చేర్పించుటకై విద్యార్థులచే ప్రతిజ్ఞచేయించారు. అదేవిధంగాపాఠశాల ప్రధానోపాధ్యాయునికి ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజులుయాదవ్ సూచనలు ఇచ్చారు. తరువాత ప్రతిభ ప్రైవేటు పాఠశాలకు వెళ్లి అక్కడ 7వ తరగతి చదువుతున్న 17 మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చేరమని ప్రధానోపాధ్యాయులు రామాంజులుయాదవ్ వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల సౌకర్యాలు అందులో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సామర్థ్యాలు తదితర వాటి గురించి వివరించి తమ పాఠశాలలో చేరాలని విద్యార్థులను కోరారు. విద్యార్థులు అందరూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనే చేరుతామని ప్రకటించారు. ముఖ్యంగా విద్యార్థులకు పౌష్టికాహార కల్పనలో భాగంగా ప్రతిరోజు గుడ్డు వారానికి మూడుసార్లు చిక్కి, మూడుసార్లు రాగి జావ, మరియు సన్న బియ్యంతో కూడినటువంటి నాణ్యమైన ఆహారం పిల్లలకు అందివ్వడం జరుగుతోందని, 21 రకాల వస్తువులు పిల్లలకు ఉచితంగా అందివ్వడం జరుగుతుందని, మంచి విద్యార్హత సర్వీసు ఉన్నటువంటి ఉపాధ్యాయులచే అత్యుత్తమ బోధన చేపట్టడం జరుగుతుందని విశాలమైన తరగతి గదులు, ఆటస్థలం, డిజిటల్ విద్యా బోధన, తదితర సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నాయని కాబట్టి ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చేర్పించాలని వాడవాడలా తిరిగి ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి, బోయ గంగరాజు, బసెట్టి ప్రమద, రాధా రమణ, ఇందిరా రమణి, వేణుగోపాల్, సునీత, విజయలక్ష్మి, జరీనా, కాంతామని, మంజుల, కవిత, సునీతమ్మ, నరేష్, సిఆర్ ఎంటిలు శ్రీనివాసులు, నారాయణప్ప, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్‌లో...నవ శకానికి నాంది పలికిన నవీన్



నవీన్

గోరంట్ల, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

ఇంటర్ ఫలితాల్లో గోరంట్ల పట్టణంలో పేద కుటుంబానికి చెందిన జీపు డ్రైవర్ రామాంజనేయులు, మణి దంపతుల కుమారుడు నవీన్ 1000/980 మార్కులు సాధించి నవ శకానికి నాంది పలికాడు. ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన నవీన్‌కు డీలర్ రమేష్‌తో పాటు స్థానికులు శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందించారు.

# పిల్లలను టీవీ, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచాలి

## - ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కే.షాహిదా

గుంతకల్లు, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



పోషన్ పక్వాడ కార్యక్రమం

పిల్లలను టీవీ, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కే.షాహిదా అన్నారు. గురువారం మండల పరిధిలోని నాగసముద్రం గ్రామ అంగన్‌వాడి కేంద్రంలో "పోషన్ పక్వాడ" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జంక్ ఫుడ్ వల్ల కలిగే అనర్థాలు, ఇంట్లో వండుకునే ఆహార పదార్థాల ప్రాముఖ్యత గురించి వివరించారు. పిల్లల శారీరక ఎదుగుదలకు బయటి ఆటలు ఆడుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు నవీన్, హెల్త్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# ఏఐటీయుసి ఆటో యూనియన్ కార్మికులు సిఐటీయులో చేరిక

## - కండువాలు కప్పి ఆహ్వానించిన జిల్లా నాయకులు

గుంతకల్లు, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



కండువా కప్పి సంఘంలోకి ఆహ్వానిస్తున్న జిల్లా నాయకులు

ఏఐటీయుసి ఆటో యూనియన్ నుండి 60 మంది కార్మికులు గురువారం సిఐటీయు భగత్‌సింగ్ ఆటో యూనియన్‌లో చేరారు. ఆ సంఘం జిల్లా నాయకులు బి.శ్రీనివాసులు, సాకే నాగరాజు, నరసయ్యలు వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ క్రమశిక్షణగా మెలగాలని సూచించారు. ప్రభుత్వాలు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. ప్రధానంగా ఆటో కార్మికులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం నిరంతర ఉద్యమాలకు శ్రీకారం చుట్టబోతున్నట్లు వారు తెలిపారు. యూనియన్‌లో చేరిన వారిలో కార్యదర్శి శివ, ఆంజనేయులు, ఉరుకుంద, ఫక్రుద్దీన్, నాగేంద్ర, గాదిలింగ, మారుతి, తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ పురపాలక పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

గుంతకల్లు, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



మాట్లాడుతున్న మండల విద్యాధికారి సుబ్బరాయుడు

పట్టణ శివారులోని ధోనిముక్కల రోడ్డులో వున్న నందమూరి తారక రామారావు పురపాలక ప్రాథమిక పాఠశాల 11వ వార్షికోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారులు మస్తాన్‌రావు, సుబ్బరాయుడులు ముఖ్యఅతిథులుగా హాజరై విద్యా ప్రాముఖ్యత గురించి వివరించారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని వారు కోరారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖలీల్ అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ తస్లీమాను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాఘవేంద్ర, కస్తూరి, కృష్ణవేణి, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# భూ అక్రమణను అడ్డుకున్న గ్రామస్తులు



ఆక్రమణను అడ్డుకుంటున్న గ్రామస్తులు

గుత్తి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

గుత్తి పట్టణ శివారు ప్రాంతంలోని తాడిపత్రి రోడ్డులో ఉన్న కొత్తపేట గ్రామ పొలిమేర సరిహద్దు స్థలంలో జరిగిన భూ ఆక్రమణను గురువారం ఆ గ్రామ ప్రజలు అడ్డుకున్నారు. గ్రామ సరిహద్దుల్లో పొలిమేరల్లో పోలేరమ్మ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. త్వరలోనే ఆలయం నిర్మిస్తామని గ్రామస్తులు పేర్కొన్నారు. ఆఖరికి ఆలయ భూమిపై కబ్జాదారుల కన్ను పడడం శోచనీయమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

# ముగిసిన ఉచిత సోలార్ టెక్నీషియన్ శిక్షణ శిబిరం

గుత్తి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



సర్టిఫికెట్లు పంపిణీ చేసిన దృశ్యం

గుత్తి పట్టణంలోని శ్రీసాయి డిగ్రీ కళాశాలలో పైపల్ ట్రీ ఫౌండేషన్ మరియు సెబ్ కాప్ సంయుక్త ఆధ్వర్యంలో 45 రోజులపాటు నిర్వ హించిన ఉచిత సోలార్ కంట్రోల్ ప్యానెల్ టెక్నీషియన్ శిక్షణ కార్యక్రమం గురువారం ముగిసింది. ఈ సందర్భంగా అభ్యర్థులకు సోలార్ ఇన్స్టాలేషన్ కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ వంటి అంశాలలో శిక్షణ ఇచ్చారు. వారికి ప్రాజెక్ట్ హెడ్ సురేష్‌రెడ్డి సర్టిఫికెట్లుఅందజేశారు. భవిష్యత్తులో ఈశిక్షణను వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ సంపత్‌కుమార్, ఎస్ఎఫ్ఐ కార్యదర్శి నవీన్, ట్రైనర్లు పవన్, శరత్‌నాయక్, నిర్వాహకుడు సునీల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# 100 శాతం ఉత్తీర్ణత సాధించిన కేంద్రీయ విద్యాలయం విద్యార్థులు

గుత్తి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



అంజలి , జయ , రోహిత్

పట్టణంలోని పిఎంశ్రీ కేంద్రీయ విద్యాలయం లో సీబీఎస్ఈ సిలబస్‌లో నిర్వహించిన 10వ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు తెలిపారు. 24 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 24 మంది పాసయ్యారు. వీరిలో అంజలికుమారిమీనా 464/500, జయ 445/500, రోహిత్ 438/500, నాగదివ్య 424/500 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ తెలిపారు.

